బాల్య వివాహం అడ్డగింత

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారాన్ని పోలీసు అత్యవసర నెంబర్ 112 ద్వారా అందుకున్న పోలీసులు ఆ బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం ఇరు కుటుంబాలవారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోణంగి గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడికి, అదే ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలికకు వివాహం చేసేందుకు ఇరువురి కుటుంబాల పెద్దలు నిశ్చయించుకుని బుధవారం వివాహ ముహూర్తాన్ని ఖరారు చేశారు. మొదటి అడుగుగా పెళ్లికి కూడా సిద్ధమయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని పోలీసు అత్యవసర నెంబర్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఎస్ఐ స్వామి తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం ఇరు కుటుంబాల వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు.

కొల్లేరు గోడు వినిపించే..!

ముగిసిన కేంద్ర సాధికార కమిటీ పర్యటన
గ్రామాల్లో పర్యటన, వినతుల స్వీకరణ
సమస్యలు విన్నవించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు
సంబంధిత శాఖలతో సమావేశం, పలు ఆదేశాలు జారీ
కమిటీని ప్రజలు కలిసేలా ఏర్పాట్లు చేయడంలో కలెక్టర్ సక్సెస్

వివిధ శాఖల అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సాధికార కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, సిటీ

కొల్లేరు అధ్యయనానికి విచ్చేసిన కేంద్ర సాధికార కమిటీ కమిటీకి కొల్లేరు ప్రజలు తమ గోడు చెప్పుకున్నారు. ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు కొల్లేరు ప్రజల కష్టాలను కమిటీ సభ్యులకు వివరించారు. సిపిఎం ప్రతినిధి బృందం కొల్లేరు ప్రజల సమస్యలపై పూర్తివివరాలతో కమిటీకి వినతిపత్రం అందించింది. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని, జిరాయితీ, డి ఫారం పట్టా భూములను వెంటనే ఇవ్వాలంటూ కొల్లేరు ప్రజలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, డాక్టర్ జెఆర్.భట్, జి.భానుమతి, సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్‌తో కూడిన బృందం రెండు రోజులు కొల్లేరులో పర్యటించింది. తొలిరోజు మంగళవారం కొల్లేరు గ్రామాలైన శ్రీపర్రు, కలకుర్రు, పెద్దఎడ్లగాడి, కొల్లేటికోట గ్రామాల్లో పర్యటించింది. రెండో రోజు బుధవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు మందిరంలో కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించింది. సాధికార కమిటీకి కొల్లేరు ప్రజలు తమ బాధలను, కష్టాలను కూలంకషంగా వివరించారు. బుధవారం వేలాదిగా ఏలూరు తరలొచ్చిన కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కమిటీ పలు శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది.

వినతులిచ్చేందుకు వచ్చిన కొల్లేరు మహిళలు

కొల్లేరులో పర్యావరణం, కాలుష్యం, డ్రెయిన్స్, రోడ్డు నిర్వహణపై వివరాలు కోరిన కమిటీ

కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం పర్యావరణం, కాలుష్యం, ఇరిగేషన్, పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, ఏలూరు నగరపాలక సంస్థ, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర అధికారులతో కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ మాట్లాడుతూ ఉప్పుటేరులోకి కలిసే ఇరిగేషన్ డ్రెయిన్స్, డ్రెయిన్ల ద్వారా కొల్లేరులోకి వచ్చే కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలు, డ్రెయిన్ డీసిల్టింగ్‌పై నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఇ నాగార్జునరావును ఆదేశించారు. కొల్లేరు ఐదో కాంటూరు పరిధిలో 47 నాన్-నోటిఫైడ్ డ్రెయిన్స్, ఐదో కాంటూర్ అవతల 67 నోటిఫైడ్ డ్రెయిన్స్ ఉన్నాయని అధికారులు కమిటీకి తెలిపారు. ఇవన్నీ ఉప్పుటేరులో కలుస్తాయని వివరించారు. కొల్లేరును వన్యప్రాణి అభయారణ్యంగా ప్రకటించక ముందు కొల్లేరు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, గ్రామాలను కలిపే లింక్ రోడ్లు, ప్రస్తుతం వాటి నిర్వహణ, కొత్తగా నిర్మించే రోడ్ల నిర్మాణాలలో ఉన్న సమస్యలపై నివేదిక అందించాలని పంచాయతీరాజ్ ఎస్ఇ రమణమూర్తిని కమిటీ సభ్యులు ఆదేశించారు. అనంతరం ఏలూరు నగర పారిశుధ్య వ్యర్థాలు, వ్యర్థాల సుద్ధీకరణ సామర్థ్యం, ఆక్రోపట్లో కలిసే ఏలూరు నగరంలోని పారిశుధ్య వ్యర్థాలకు సంబంధించిన వివరాలపై నివేదిక సమర్పించాలని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్‌ను కమిటీ సభ్యులు ఆదేశించారు. ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో 32 ఎంఎల్‌డి వ్యర్థాలు విడుదలవుతాయని, వీటిలో పారిశుధ్య వ్యర్థాలు ఏడు ఎంఎల్‌డి ఉంటాయన్నారు. ఐదు ఎంఎల్‌డి వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ ఏలూరులో ఉందన్నారు. మరో 50 ఎంఎల్‌డి వ్యర్థాల సుద్ధీకరణ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన వ్యర్థాలు తమ్మిలేరు ద్వారా కొల్లేరులో కలుస్తున్నాయని కమిటీ సభ్యులకు వివరించారు. కొల్లేరు పరిధిలో పర్యావరణం, కాలుష్య పరిస్థితులు, చేపల పెంపకానికి వినియోగించే నీరు, కాలుష్య నివారణ, పరిశ్రమల ద్వారా కొల్లేరుకి వెళ్లే వ్యర్థాల కారణంగా కలిగే కాలుష్యం తదితర వివరాలపై సవివరమైన నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావును కమిటీ సభ్యులు ఆదేశించారు. కొల్లేరులో తాగునీరు, భూగర్భ జలాలు, డ్రెయిన్లలో కలుషితాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు కమిటీకి తెలియజేశారు. కొల్లేరులో ఎన్ని రకాల చేపల పెంపకం జరుగుతుంది, కాలుష్య నీటిలో ఉత్పత్తి అయ్యే చేపల వినియోగం కారణంగా ఆరోగ్య సమస్యలు, చేపల పెంపకానికి వినియోగించే రసాయనిక ఎరువులు, పురుగుమందుల వివరాలు, వాటి కారణంగా కొల్లేరులో కలిగే కాలుష్యం తదితర విషయాలపై నివేదిక సమర్పించాలని మత్స్య శాఖాధికారులను కమిటీ సభ్యులు ఆదేశించారు. మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ మాట్లాడుతూ బుడమేరు ద్వారా విజయవాడ నగరంలోని వ్యర్థాలు కొల్లేరులో కలుస్తున్నాయని వివరించారు. కమిటీ కోరిన సమాచారాన్ని సంబంధిత శాఖల అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ ద్వారా త్వరితగతిన పంపాలని కమిటీ సభ్యులు ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంఎల్‌ఎలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అజయ్‌కుమార్ నాయక్, ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, డిఎఫ్‌ఒలు శుభం, విజయ, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులను కలెక్టర్ కె.వెట్రిసెల్వి దుశ్శాలువా, మెమెంటోలతో సత్కరించారు.

కమిటీని ప్రజలు కలిసేలా విస్తృత ఏర్పాట్లు

కొల్లేరు అధ్యయనానికి విచ్చేసిన సాధికారిక కమిటీ సభ్యులను ప్రజలు కలిసేలా కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయవంతమయ్యారనే చర్చ సాగింది. కొల్లేటికోటలో ఏర్పాటు చేసిన సభతోపాటు వివిధ గ్రామాల్లో ప్రజలు కమిటీ సభ్యులను కలిసి తమ గోడు వినిపించేందుకు అవకాశం కల్పించారు. గోదావరి సమావేశ మందిరంలో కమిటీ సభ్యులను కలిసి అన్ని గ్రామాల ప్రజలు వినతులు అందించేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కొల్లేరు ప్రజల సమస్యలను కమిటీకి చేరేలా అన్ని చర్యలు కలెక్టర్, జిల్లా అధికారులు తీసుకున్నారనే చర్చ జనాల్లో నడిచింది.

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తాం

జెసి అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనటరింగ్ కమిటీ ఏర్పాటు
పెదవేగి ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్

మాట్లాడుతున్న మంత్రి మనోహర్

ప్రజాశక్తి - పెదవేగి

జిల్లాలో ఆయిల్ పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈ ఏడాది 15 వేల హెక్టార్లలో సాగును విస్తరించాలనే లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రొసెసర్లతో ఆయిల్‌పామ్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి సమీక్షించారు. అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన, డెల్టా భూముల్లో ఆయిల్‌పామ్ ప్రోత్సహించడం, వరి, పొగాకు తదితర పంటల నుండి పంట వైవిధ్యకరణ, యాంత్రీకరణను ప్రోత్సహించడం వంటి వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెదవేగిలోని ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నత స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం అనేక మంది రైతులకు, ఆయిల్‌పామ్ ప్రొసెసర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు సాగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సురేష్ లోతుగా వివరిస్తున్నారన్నారు. రైతాంగం సాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను ఐదోస్థానం నుంచి మూడో స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఐదు వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ఆయిల్‌పామ్ సాగులో సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందడంలో కొంత జాప్యం కన్పిస్తుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయ కేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తరణాధికారులతోపాటు ప్రధానమైన ఐదు కంపెనీల ప్రతినిధులు, పెదవేగి ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం డైరెక్టర్ కంచర్ల సురేష్, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎస్.రామ్మోహన్, పలువురు శాస్త్రవేత్తలు, ఆయిల్‌పామ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్

ఐటిడిఎ పిఒ రాములునాయక్



మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ రాములునాయక్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

గిరిజనుల అభివృద్ధికి జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ దోహదపడుతుందని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని అంకన్నగూడెంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయితీలోని పలువురు గిరిజనుల నుంచి పలు పథకాలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అనంతరం పిఒ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను అర్హులైన గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజనుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని స్థానిక గిరిజనులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురికి ఆరోగ్య కార్డులు, సికెల్ స్క్రీనింగ్, టిబి కిట్లు, పోషకాహార కిట్లు, బ్యాంక్ ఖాతాలు, పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపిడిఒ నిఖిల్ మధుశరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పైదా ముత్యాలమ్మ, జెడ్‌పిటిసి మల్లం వసంతరావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్‌భాస్కర్, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉంగుటూరు ఎఎంసి పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్, డైరెక్టర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. పాలకమండలిని నియమిస్తూ మే 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చేబ్రోలులోని ఎఎంసి కార్యాలయంలో స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి కె.ఆనంద్ ఆధ్వర్యంలో గౌరవ ఛైర్మన్‌గా ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, ఛైర్‌పర్సన్‌గా కరేటి జ్యోతిఅయ్యప్ప, ఉపాధ్యక్షునిగా కూనసాని నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లుగా అచ్యుత విజయ భాస్కరరావు, అల్లుమోలు వెంకటధనయ్య, గటల సీతారత్నం, గణసల మహాలక్ష్మి, గౌతు నాగలక్ష్మి, కొత్తపల్లి సింహాచలం, పుప్పాల మద్ది రమణ, తానేటి జోగేశ్వరరావు, వడితే అప్పారావు, యాళ్ల కల్యాణి, మీసాల పార్వతిదేవి, కొల్లేపల్లి దుర్గావరప్రసాద్, కాళ్ల సంధ్యారాణి, అడవికొలను సొసైటీ ఛైర్‌పర్సన్, భీమడోల ఎడిఎ, ఉంగుటూరు సర్పంచి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ధర్మరాజు మాట్లాడుతూ పుంత రోడ్లను పటిష్టం చేసేలా పాలకవర్గం కృషి చేయాలన్నారు. నూతన పాలక మండలిని కూటమి నాయకులు కడియాల రవిశంకర్, వేములపల్లి సుధీర్, మాలతీరాణి, పంది రాంబాబు, ఇమ్మణ్ణి గంగాధరరావు, ఆలపాటి గిరి, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అభినందించారు.


ఛైర్‌పర్సన్‌గాబాధ్యతలు చేపడుతున్న జ్యోతి

కొనసాగిన డిఎస్‌సి పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధ్యాయ నియామక పరీక్షలు మెగా డిఎస్‌సి-2025 బుధవారం ఏలూరులో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 180 మందికి 174 మంది హాజరవ్వగా ఆరుగురు గైర్హాజరయ్యారు. ఏలూరు ఇంజినీరింగ్ కళాశాలలో 141 మందికి 128 మంది హాజరవ్వగా, 13 మంది గైర్హాజరయ్యారు. సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పరీక్షకు మొత్తం 200 మందికి 197 మంది హాజరయ్యారు. ముగ్గురు గైర్హాజరయ్యారు. మొత్తం మూడు కేంద్రాల్లో 521 మందికి 499 మంది హాజరవ్వగా 22 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5 గంటల వరకు సిద్ధార్థ క్వెస్ట్‌లో 180 మందికి 177 మంది హాజరవ్వగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఏలూరు ఇంజినీరింగ్ కళాశాలలో 145 మందికి 141 మంది హాజరవ్వగా నలుగురు గైర్హాజరయ్యారు. సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పరీక్షలకు మొత్తం 203 మందికి 197 మంది హాజరవ్వగా ఆరుగురు గైర్హాజరయ్యారు. మొత్తం మూడు కేంద్రాల్లో 528 మందికి 515 మంది హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారు.

చట్ట విరుద్ధంగా పుస్తకాల అమ్మకాలు

ప్రయివేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్

పుస్తకాలు పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నేత లెనిన్

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు నగరంలోని ప్రయివేట్ విద్యాసంస్థలు చట్ట విరుద్ధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు అమ్మడాన్ని అడ్డుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ డిమాండ్ చేశారు. ఏలూరు శాంతినగర్‌లోని శశి, ఆక్స్‌ఫోర్డ్ విద్యాసంస్థలు బుధవారం పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతుండగా ఎంఇఒ రవిప్రకాష్ సమక్షంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ మార్కెట్ ధరల కన్నా అధిక ధరలకు పుస్తకాలను విద్యాసంస్థల యాజమాన్యాలు విక్రయిస్తున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బలవంతంగా అధిక ధరలు వసూలు చేస్తున్నాయని చెప్పారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇంగ్లీష్ మీడియం విద్య కోసం ప్రయివేట్ పాఠశాలలను విద్యార్థుల తల్లితండ్రులు ఆశ్రయించడాన్ని అవకాశంగా తీసుకున్న ప్రయివేట్ విద్యాసంస్థలు తల్లితండ్రుల రక్తాన్ని తాగుతున్నాయన్నారు. ఒకపక్క అధిక ఫీజులు, మరోపక్క పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, ట్యూషన్ ఫీజులు ఇలా అనేక రూపాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుతింటున్నాయన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శశి, ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల పుస్తకాల అమ్మకాలను ఎంఇఒ రవిప్రకాష్ సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, వంశీ భాను ప్రకాష్, మాజీ నాయకులు జె.గోపీ, బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం-తల్లాపురం పుంత రోడ్డు విస్తరణ

నారాయణపురం పుంత రోడ్డు విస్తరణ పనులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఏలూరు కాలువపై నారాయణపురం వద్ద ఆర్అండ్‌బి వంతెన దెబ్బతినడంతో రాకపోకలను ఈ నెల 15 నుంచి ఆపేసిన సంగతి తెలిసిందే. దీంతో చేబ్రోలు పోలీసు స్టేషన్-తల్లాపురం రోడ్డు మీదుగా నారాయణపురం పుంత రోడ్డు మార్గంలో వాహనాలను పోలీసులు మళ్లించారు. ఈ క్రమంలో పుంత రోడ్డును విస్తరించి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అత్యవసర నిధులు రూ.30 లక్షలు మంజూరుకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఎంఎల్‌ఎ ఆదేశాలతో పుంత రోడ్డును విస్తరించి మార్జిన్ వెడల్పు చేసేందుకు కంకర పోసి చదును చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో పనులు పూర్తి కానున్నాయని ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు

రిలే నిరాహార దీక్షలు తాత్కాలిక విరమణ

ప్రభుత్వ సానుకూల స్పందనతో నిర్ణయం
ఆదివాసీ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య


దీక్ష విరమింపజేస్తున్న సోదెం ముక్కయ్య

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని కోరుతూ బుట్టాయగూడెం తహశీల్దార్ ఎదురుగా గత 35 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఆదివాసీ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య తెలిపారు. ఆదివాసీ జెఎసిని చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నందున షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం డ్రాఫ్ట్ కాపీని మంగళవారం సిఎంఒ కార్యాలయానికి అందించినట్లు తెలిపారు. మెగా డిఎస్‌సి ఫలితాలు ప్రకటించే నాటికి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని వినతి పత్రం అందించామన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు మే 14వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిడిఎల వద్ద గత 35 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. రిలే నిరాహార దీక్షలు తాత్కాలికంగా విరమిస్తున్నప్పటికి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం, ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం వివిధ రూపాల్లో ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. స్థానిక గిరిజనులకే ఏజెన్సీలో ఉద్యోగాలు అంటూ సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మెగా డిఎస్‌సి 2025లో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా డిఎస్‌సి ఫలితాలకు ముందు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని కోరారు. గత 35 రోజులుగా ఐటిడిఎల వద్ద రిలే నిరాహారదీక్షలను నడిపిన ఆదివాసీ జెఎసి నాయకులకు, గ్రామాల నుంచి తరలివచ్చి దీక్షలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారికి, శాంతిభద్రతలను పర్యవేక్షించిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్యపాలెం సర్పంచి కుంజా వెంకటేశ్వరరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షులు రవ్వ బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, గుజ్జు రమేష్‌బాబు, కారం వెంకటేశ్వరరావు, పూసం గంగాదేవి, పూసం శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్
శనివారపుపేట జెడ్‌పి హైస్కూల్ సందర్శన



మాట్లాడుతున్న సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ బుధవారం స్థానిక శనివారపుపేటలోని జెడ్‌పి హైస్కూలును సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార విషయంలో రాజీ పడవద్దని, వంటల్లో ఉపయోగించే నూనె విషయంలో మరింత నాణ్యత పాటించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలపై అవసరమైనప్పుడు తర్ఫీదు పొందిన వ్యక్తులతో కౌన్సెలింగ్ నిర్వహించి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. బాలబాలికలు సోదర భావంతో కలిసిమెలిసి చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఒ సూర్యచక్రవేణి, వన్ స్టాప్ అడ్మిన్ నిర్మల, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'ని సద్వినియోగం చేసుకోండి

రైతులకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా సూచన

రైతులతో జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా

ప్రజాశక్తి - ముదినేపల్లి

రైతులందరూ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామానికి వచ్చిన వ్యవసాయ, అనుబంధ శాఖాధికారుల సలహాలు, సూచనలు పొందుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా అన్నారు. మండలంలోని దాకరం, అప్పారావుపేట గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షేక్ హబీబ్ భాషా మాట్లాడుతూ రైతులందరూ భూసారాన్ని పెంపొందించుకునేందుకు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, సిఫార్సులకు అనుకూలంగా మాత్రమే ఎరువులను వాడాలని తెలిపారు. భూసారాన్ని పెంచుకునేందుకు రైతులందరూ పచ్చిరొట్ట పైరు విత్తనాలను విధిగా సాగు చేసి కలియదున్నాలన్నారు. రైతులందరూ వరి సాగుకు సమాయత్తం కావాలని, సకాలంలో వర్షాలు కురుస్తున్నందున అదనులో విత్తుకోవాలని సూచించారు. 350 క్వింటాళ్ల వరి విత్తనాలు రాయితీపై మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణ చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ సతీష్ మత్స్యశాఖకు సంబంధించిన పథకాలను రైతులకు వివరించారు. మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జి.వెంకటమణి మాట్లాడుతూ కౌలు రైతులందరూ విధిగా కౌలు రైతు కార్డులను తీసుకోవాలన్నారు. కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు కార్డులను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ నెల 20వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తుందని, ఈ పథకానికి అర్హత పొందాలంటే విధిగా రైతులందరూ ఇ కెవైసి చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం దాకరం గ్రామంలోని రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాకరం గ్రామ సర్పంచి జాస్తి రాజా, రైతులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

దంతాల పరిరక్షణతో గుండె జబ్బులు దూరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని దేవరగుంటలో శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు దేవిశెట్టి దినేష్ మాట్లాడుతూ దంతాల పరిరక్షణతో గుండె జబ్బులు దరి చేరవన్నారు. దంత సంబంధమైన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, తక్షణమే వైద్య సేవలు పొందాలని వివరించారు. పళ్ళ, దంతాలు, చిగుళ్లకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే వైద్య నిపుణులను సంప్రదించి, సకాలంలో వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు.

సర్వీసు రోడ్లు పూర్తి చేయాలి

టి.నరసాపురం :గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇరువైపుల సర్వీసు రోడ్లు పూర్తి చేయాలని స్నేహ సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత పెండ్యాల అభిషేక్ బాబు కోరారు. మండలంలోని బొర్రంపాలెం సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డును స్థానికులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణాలను కలుపుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సుమారు రూ.4,609 కోట్లతో నిర్మించే 365 బి జి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పూర్తి కావస్తున్న నేపథ్యంలో హైవే ఇరువైపులా సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

టి.నరసాపురం :మండలంలోని తెడ్లం గ్రామంలో బచ్చు ఏసు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఏసు కుటుంబానికి గ్రామానికి చెందిన కేతిరెడ్డి సీతా రామిరెడ్డి చంద్ర కాంతమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు కేతిరెడ్డి వీరారెడ్డి (చినబాబు) సర్పంచి ముప్పన ప్రవంతి రమేష్ బుధవారం ఆర్థిక సాయం అందించారు.

సంక్షేమ పథకాలు వేగవంతంగా కొనసాగాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా పరిషత్ సిఇఒ కన్నమ నాయుడు బుధవారం సమీక్ష నిర్వహించారు. అధికారుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ కృష్ణంరాజు, ఎంపిపి ఆరేపల్లి శిరీష, డిఎల్‌డిఒ వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఇఇ బాబిరెడ్డి, ఎంఇఒలు సేవ్యా నాయక్, జమలయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కమల కిషోర్ పాల్గొన్నారు.

వరి సాగులో పచ్చిరొట్ట పైరు వినియోగంతో లాభాలు

ప్రజాశక్తి - మండవల్లి

వరి సాగులో పచ్చిరొట్ట పైరును వినియోగించుకుంటే ఎన్నో లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.వెంకటమణి తెలిపారు. మండలంలోని అల్లినగరంలో ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పచ్చిరొట్ట పైర్లను ఆమె బుధవారం పరిశీలించారు. అనంతరం పెరికేగూడెం, అయ్యవారి రుద్రవరం గ్రామాల్లో ఎ.ఇ పల్నాటి శ్రీనివాసరావు అధ్యక్షతన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పద్మ, నీటి సంఘం అధ్యక్షులు ఎన్‌కె.రాంబాబు, నాయకులు నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు :ఖరీఫ్ సీజన్‌లో వరి విత్తనాల నాణ్యత నాటే విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా రైతు సేవాకేంద్రం అధికారిణి ఎం.ఉషాకుమారి అన్నారు. మండలంలోని గుళ్లపూడి, వలసపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిణి ఎ.వాణిందేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

శ్రీవారికి రూ.3.68 కోట్ల ఆదాయం

ద్వారకాతిరుమల :ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీలు బుధవారం ఉదయం ప్రమోద మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కించారు. ఈ హుండీల లెక్కింపు ద్వారా స్వామి వారికి గడిచిన 28 రోజులకు రూ.3,68,88,156 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎస్ఎన్.మూర్తి తెలిపారు. అలాగే యాత్రికుల కానుకల రూపేణా 317 గ్రాముల బంగారం, 7 కేజీల 877 గ్రాముల వెండి, పాత రూ.500 నోట్లు 22, రూ.వెయ్యి నోట్లు 12, రూ.రెండు వేల నోట్లు 13, పలు దేశాల విదేశీ కరెన్సీ సైతం లభించినట్లు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

డిఎస్‌సి రాసేందుకు వెళ్తుండగా ప్రమాదం

ఉంగుటూరు :జాతీయ రహదారి ఉంగుటూరు వద్ద బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు గాయాలపాలయ్యారు. గణపవరం మండలం రామచంద్రపురానికి చెందిన ఖరీముల్లా డిఎస్‌సి పరీక్ష రాసేందుకు బైక్‌పై ఏలూరు వెళ్తున్నాడు. ఉంగుటూరుకు చెందిన వెంకటేశ్వరరావు బైక్‌పై వెళ్తూ రోడ్డు దాటే క్రమంలో రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. డిఎస్‌సి పరీక్ష రాయాల్సి రావడంతో ఖరీముల్లాకు హైవే అంబులెన్సులో ప్రాథమిక చికిత్స అందించడంతో అతను ఏలూరు వెళ్లిపోగా వెంకటేశ్వరరావును తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు.

లారీ ఢీకొని కూలీ మృతి

ఉంగుటూరు :చేబ్రోలులో పొలంలో మట్టి పూడిక చేస్తుండగా అక్కడ పనిచేసున్న కూలీ గాది గంటయ్య (55)ను లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం... ద్వారకాతిరుమల మండలం లైన్ గోపాలపురం గ్రామానికి చెందిన గంటయ్య చేబ్రోలులోని ఓ రైతు పొలంలో ల్యాండ్ కన్వర్షర్ అనుమతులతో మట్టి పూడిక పనులు చేస్తున్నాడు. గంటయ్య అక్కడకి కూలి పనికి వెళ్లాడు. బుధవారం మట్టిలోడు లారీ ఆన్‌లోడ్ చేసేందుకు రివర్స్ చేస్తుండగా అక్కడ ఉన్న గంటయ్యను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్పృహతప్పి పడిపోయిన గంటయ్యను తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. చేబ్రోలు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కోకో గింజల చోరులు అరెస్టు

ఏలూరు స్పోర్ట్స్ : కోకో గింజలు చోరీ చేసిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని డిఎస్‌పి కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం విలేకర్ల సమావేశం నిర్వహించి ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. ద్వారకాతిరుమల మండలం వేంపాడు గ్రామానికి చెందిన ఆలపాటి జగదీష్‌కు చెందిన పొలంలోని షెడ్డులో 160 కేజీల కోకో గింజలను ఉంచాడు. ఈ నెల 15వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు ఆ షెడ్డు తాళాలు పగలగొట్టి ఆ కోకో గింజలను అపహరించుకుపోయారు. ఈ ఘటనపై బాధితుడు జగదీష్ ద్వారకాతిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బుధవారం వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ నలుగురే ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 160 కేజీల కోకో గింజలను స్వాధీనం చేసుకున్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన కొత్తపల్లి హర్ష, ద్వారకాతిరుమల మండలం వేంపాడు గ్రామానికి చెందిన గద్దల నాగరాజు, కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన జొన్నకూటి రాజేష్, అదే ప్రాంతానికి చెందిన ముదునూరి శివ శంకర్‌లు చోరీకి పాల్పడినట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశామని డిఎస్‌పి తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు

టి.నరసాపురం :మహిళ అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెచ్‌సి ఎం.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెలగపాడు గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ కారు డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీన కారు డ్రైవింగ్‌కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తన భార్య, ముగ్గురు పిల్లలు కనిపించలేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

ఉంగుటూరు :నారాయణపురం ఎన్‌టిఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓరిగంటి సుబ్బారావు (43) బుధవారం రాత్రి స్థానిక కొండాలమ్మ గుడి సమీపంలో మృతి చెందాడు. కృష్ణాజిల్లా మైలవరం మండలం షాబాద్ గ్రామానికి చెందిన సుబ్బారావు రోజు తాగివచ్చి భార్యను హింసించడంతో ఆమె రెండు నెలల కింద నారాయణపురం వచ్చి కూలి పనులు చేసుకుంటోంది. ఈ క్రమంలో వారం కిందట సుబ్బారావు నారాయణపురం వచ్చి భార్య పిల్లలను వేధించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్యానికి బాసిసై అతిగా తాగి ఎండకు తాళలేక డీహైడ్రేషన్‌తో మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఎఎంసి చైర్మన్ పదవి కోసం రసవత్తర పోరు

రేసులోకి మాజీ జెడ్‌పిటిసి రాధారాణి
ఆమెకే కేటాయించాలని పలువురి కోరిక

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి ఎఎంసి చైర్మన్ పదవి కోసం రోజురోజుకు పోటీ పెరుగుతుంది. ఆ పదవిని ఒసి మహిళా కోటాకు కేటాయిం చారు. తాజాగా ఆ పదవి కోసం జెడ్‌పిటిసి మాజీ సభ్యులు తాళ్లూరి రాధారాణి పోటీలోకి వచ్చారు. ఆమె సామర్థ్యం కలిగిన మహిళ అని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, క్రమ శిక్షణ కలిగిన ఆమె వార్డు మెంబర్ నుంచి జెడ్‌పిటిసి వరకు ఎదిగారని, ఆమెకు ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు నాయకులు కోరుతున్నారు.

టిడిపి స్థాపించిన నాటి నుంచి నేటి వరకు వారి కుటుంబం మొత్తం పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసమే పని చేశారని, రాధారాణికే ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు పట్టు పడుతున్నారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా, ఆపద వచ్చినా వారి ఇంటికి వెళ్లి ఆదుకుంటారని చెబుతున్నారు. మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపిపి, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు తాళ్లూరి రాధారాణి మామయ్య కీర్తిశేషులు తాళ్లూరి రామకృష్ణారెడ్డి ఎర్రగుంటపల్లి సర్పంచి పనిచేశారన్నారు. ఆ సమయంలో ఎర్రగుంటపల్లి పంచాయతీని, ఆ పరిధిలోని శివారు గ్రామం మేతిమిల్లిగూడేన్ని ఎంతో అభివృద్ధి చేశారని స్థానిక నాయకులు చెబుతున్నారు. అక్కడ ఇళ్లు లేని వారికి స్థలాలు ఇచ్చి వారికి సహాయ సహకారాలు అందించడంతో ఆ ఊరికి ఆయన పేరు రామకృష్ణాపురం అని పెట్టుకున్నారన్నారు. ఆయన మృతి చెందిన తర్వాత వారి కుమారుడు కీర్తిశేషులు తాళ్లూరి సాంబశివ రెడ్డి సర్పంచిగా పోటీ చేశారు. ఆయన సుమారు 23 ఏళ్లు సర్పంచిగా, 12 ఏళ్లు ఉప సర్పంచిగా వైస్ ఎంపిపిగా ఐదేళ్లు పని చేశారు. ఆయన ఎర్రగుంటపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ గ్రామంలో మెట్టగూడెం అనే గ్రామాన్ని ఏర్పాటు చేసి అక్కడ కాలనీ ఇల్లు ప్రతిఒక్కరికీ నిర్మించి అన్నిరకాలుగా అభివృద్ధి చేశారని స్థానికులు తెలిపారు.

రాధారాణి

మహిళా రిజర్వేషన్ ఎంపిపి కోటాలో చింతలపూడి ఎఎంసి మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, మండలంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులందరూ కలిసి తాళ్లూరి రాధారాణికి పదవిని కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కూడా అత్యధిక మెజార్టీతో గెలిచారని స్థానిక నాయకులు చెబుతున్నారు. అలాగే టిడిపి కష్టకాలంలో ఉన్న సమయంలో కీర్తిశేషులు సాంబశివరెడ్డి ఎంఎసి మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డితో కలిసి మండలంలోని కార్యకర్తలం దరినీ కలుపుకని పార్టీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ వచ్చే విధంగా కృషి చేశారని తెలుపుతున్నారు.

సాంబశివరెడ్డి మృతి చెందాక పార్టీ ఇబ్బందుల్లో ఉందని, పార్టీ కోసం మీరు ముందుకొచ్చి జెడ్‌పిటిసిగా పోటీ చేసి ఆదుకోవాలని పార్టీ కార్యకర్తలు, పెద్దలు ఆయన భార్య రాధారాణిని కోరగా ఆమె పార్టీ కోసం పోటీ చేసి గెలిచారని పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుపుతున్నారు. అప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా అద్భుతమైన మెజార్టీతో గెలిచి ఐదేళ్లు పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉన్నారని చెబుతున్నారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పదవి ఉన్నా లేకపోయినా ప్రజలందరికీ అందుబాటులో ఉంటారన్నారు. గత ఎన్నికల్లో పూర్తిస్థాయిలో ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ గెలుపునకు కృషి చేశారని తెలుపుతున్నారు. మూడు తరాల నుంచి పార్టీకి సేవ చేస్తూ కార్యకర్తలకు అండగా ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాధారాణికి ఎఎంసి చైర్మన్ కేటాయించాలని చింతలపూడి నియోజకవర్గంలోని పలువురు పార్టీ పెద్దలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు కోరుతున్నారు.

సారా తయారీ వీడారు... ఉపాధి పొందారు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ డివిజన్ పరిధిలో సారాను పూర్తిగా రూపుమాపాలని చేసిన ప్రయత్నం సఫలీకృతం అవుతుందని సిఐ ఎ.మస్తానయ్య తెలిపారు. నూజివీడులో ఆయన బుధవారం మాట్లాడుతూ నూజివీడు డివిజన్ పరిధిలో 17 కుటుంబాలు సారాను విడనాడినట్లు చెప్పారు. సారా తయారీ వదిలేసిన కుటుంబాలకు కలెక్టర్ సమక్షంలో గురువారం రూ.14 లక్షల ఆర్థిక చేయూత అందించనున్నట్లు వివరించారు. స్వయం ఉపాధి సాధించేందుకు 17 కుటుంబాలకు వారి వారి అవసరాల నిమిత్తం నగదు అందించనున్నట్లు చెప్పారు.

రామ్‌రాజ్ కాటన్ గొడౌన్లలో అగ్నిప్రమాదం

రూ.20 లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రామ్‌రాజ్ కాటన్‌కు సంబంధించిన రెండు గొడౌన్లలో ఉన్న బట్టలు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.20 లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని యాజమాన్యం వారు తెలిపారు. ఈ ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం... జంగారెడ్డిగూడెం మండలంలోని దేవులపల్లి గ్రామంలో రామ్ రాజ్ కాటన్‌వారికి సంబంధించిన రెండు గొడౌన్లు ఉన్నాయి. ఆ గొడౌన్లలో బట్టలు నిల్వ ఉంచారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో ఆ రెండు గొడౌన్లలో మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే గొడౌన్లలోని బట్టలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.20 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని యాజమాన్యం వారు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పడకేసిన పారిశుధ్యం

ఎక్కడపడితే అక్కడే చెత్త దర్శనం
కుప్పలుగా ఉన్న డ్రెయినేజీల్లో పూడిక

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలో ఎటుచూసినా చెత్తాచెదారం, దుర్వాసన వస్తున్న మురుగు కాలువలు, కాలువల నుంచి తొలగించిన పూడిక కుప్పలు దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కాలేజీ రోడ్డులో డ్రెయినేజీలో పూడిక తీసి 15 రోజులు అయినా సరే ఆ కుప్పలను ఇప్పటికీ ఎత్తి వేయటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలోని 32 వార్డుల్లో ఏ ఒక్క ప్రాంతంలోనూ పారిశుధ్యం పాటించిన దాఖలాలు లేవంటే అతిశయోక్తి కాదు. రోడ్ల వెంట చెత్త కుప్పలు, దశాబ్దాలుగా పూడుకుపోయిన డ్రెయినేజీల్లో తీసిన పూడిక మురుగు కాల్వల వెంట పోగు పెడుతున్నారు. కాలక్రమమైన ఆ పూడిక యథాతథంగా మళ్లీ మురుగు కాలువల్లోకి చేరుతోంది. డ్రెయినేజీల నుంచి తొలగించిన చెత్తను వెంటనే ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించే ప్రక్రియను మున్సిపల్ అధికారులు చేపట్టడంలేదు. పట్టణ పరిధిలోని డండం గార్డెన్స్‌లోని సెంట్ జాన్స్ పాఠశాల సమీపంలోని సందుల వెంట నిత్యం చెత్త కుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. చెత్త కుప్పలు తొలగించాలని ఎన్నిసార్లు సచివాలయ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించటం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఇదే తీరు కొనసాగితే అదే చెత్తను సచివాలయాల్లో పోసి నిరసన వ్యక్తం చేస్తామంటూ ఆయా అవార్డుకు చెందిన ప్రజలు బాహాటంగానే హెచ్చరిస్తున్నారు.

రోడ్డుపై కుప్పలుగా డ్రెయినేజీల్లో తీసిన పూడిక

ప్రేమ్‌కుమార్‌కు మోషేన్‌రాజు పరామర్శ

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని గవరవరానికి చెందిన వైసిపి మండల యువజన నాయకుడు బిరుదుగడ్డ ప్రేమ్‌కుమార్‌ను శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు బుధవారం పరామర్శించారు. ప్రేమ్‌కుమార్ ఇటీవల ఆటో ప్రమాదంలో గురవడంతో కాలుకు తీవ్ర గాయమైంది. ప్రేమ్ కుమార్ తల్లి ఎంపిటిసి రత్నకుమారికి ధైర్యం కల్పించారు.

ఇరిగేషన్ డిఇగా మనోజ్‌కుమార్

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

జల వనరుల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ అప్‌ల్యాండ్ సబ్ డివిజన్ (పిడబ్ల్యుడి శాఖ) డిఇగా గుర్రాల మనోజ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పోలవరం ప్రాజెక్టు డిఇగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై కొయ్యలగూడెం సబ్ డివిజన్‌కు వచ్చారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - మండవల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నట్లు సర్పంచి మెండ ఝాన్సీ స్పష్టం చేశారు. మండవల్లి ఎంపిపి పాఠశాల-2లో విద్యార్థులకు బుధవారం నిర్వహించిన పుస్తకాల పంపిణీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెండ సురేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం :విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని టిడిపి నాయకులు కేతిరెడ్డి వీరారెడ్డి(చినబాబు) తెలిపారు. మండలంలోని తెడ్లం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ నవీన్, గంజి స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మిత్ర కిట్లు అందజేత

ముసునూరు :సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసినట్లు ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు తెలిపారు. మండలంలోని గోపవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎలివిఎస్.నాగేంద్రరావు, సర్పంచి కంచర్ల వాణి ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు. రమణక్కపేట జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎంపిపి కొండ దుర్గాభవాని, హెచ్‌ఎం పివిఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పలపాటి గణేష్, రంగు వాసు, బొల్లినేని బుజ్జి, జనసేన నాయకులు పాశం నాగబాబు, స్‌ఎంసి చైర్మన్ ఎన్.రాజు ,పరుశురాం, ఉపాధ్యాయులు వాకా నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సత్కారం

కొయ్యలగూడెం :కొయ్యలగూడెం ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు బుధవారం ఘనంగా సన్మానం చేసి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంజిమాల రామారావు, వైస్ ఎంపిపి తుమ్మలపల్లి గంగరాజు, ఎంపిడిఒ, తహశీల్దార్, ఎంఇఒ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

'సూర్యఘర్'తో ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్

ముసునూరు :సూర్యఘర్ పథకంతో ఎస్‌సి, ఎస్‌టి తరగతుల వారికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొండా దుర్గాభవాని, విద్యుత్ శాఖ అధికారులతో సూర్య ఘర్ పథకంపై సచివాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా, వెనుకబడిన తరగతులవారికి 50 శాతం రాయితీపై విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

దాతల సాయంతో మరింత ప్రోత్సాహం

భీమడోలు :పాఠశాల విద్యను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సామగ్రికి అదనంగా దాతలు సైతం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు పరిశీలించేందుకు బుధవారం పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా ఆరోగ్య సేవ కేంద్రం పనితీరు, బిసి కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను, ఎంపిపి పాఠశాల-3ను సందర్శించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందించారు. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు భీమడోలు జంక్షన్‌లోని జానకి సిల్క్స్ యాజమాన్యం కేటాయించిన వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలను అభినందించారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 119/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
K.Narasimha Murthy and Others ***...Respondents/ Opponents***

Opp-2. Katta Jai Sai Akhil, S/o. Katta Srinivasu, Hindu, Male, a/a 27 years, H.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 53/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
AVR Traders and Others ***...Respondents/ Opponents***

Opp-2. Vallabapuram Nageswara Rao, S/o. Lakshman Rao, D.No. 27-21-55/1, Postal Colony, NR Peta, Eluru Office Subordinate. O/o. SPL Deputy Collector, Polavaram Irrigation Project, Right Main Canal, Unit-II, Eluru.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 120/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
Ch.Babu Rao and Others ***...Respondents/ Opponents***

Opp-1. Ch.Babu Rao, S/o. Pentayya, Hindu, Male, a/a 66 years, D.No. 1-64, Tanuku Mandalam, Mandapaka.

Opp-3. Jagadish Kumar, S/o. Ramachandra Rao, D.No. 1-50, Mandapaka (Rural), Tanuku Mandalam, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 & OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 51/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
Sri Srinivasa Krishna & General Merchants and Others ***...Respondents/ Opponents***

Opp-4. Sivakoti Naga Raju, S?o. Dorayya, Hindu, Male, a/a 42 years, Office Subordinate, O/o. Deputy Executive Engineer, Public Health Division, Bhimavaram, W.G.Dist.,

Opp-6. Sunkara Chiranjeevi Venkata Subbarao Chowdary, S/o. Abbulu, Junior Asst., Gramapanchayati, Ballipadu, Attili Mandal, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP4 & OP6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 110/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
K.Rajya Lakshmi and Others ***...Respondents/ Opponents***

Opp-2. Vara Uday Kumar, S/o. Datha Varaprasad, Hindu, Male, a/a 51 years, R/o. D.No. 49-4-12, Subbaraopeta, Rajahmundry (Urban), E.G.Dist., O/o. Junior Assistant, Govt. Degree College (A), Rajahmundry,

Opp-4. Karem Chandraiah, S/o. Sundara Rao, Hindu, Male, a/a 36 years, R/o. D.No. 4-45, Harijana Veedhi, Taderu, Bhimavaram, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 & OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు : అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పోలీస్ క్వార్టర్స్, ఎస్‌పి ఆఫీసు, పరేడ్ గ్రౌండ్, అమీనపేట ఏటి గట్టు ఏరియాలకు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 114/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku) ***...Petitioner/ D.Hr***
AND
Karri Satyanarayana Reddy and Others ***...Respondents/ Opponents***

Opp-1. Karri Satyanarayana Reddy, S/o. Nagireddy, Hindu, Male, a/a 42 years, D.No. 17-79/1, Kovvuri vari Street, Penugonda, Penugonda Mandal, W.G.Dist.,

Opp-3. Yalangi Satya Prasad, S/o. Krishna Prasad, Hindu, Male, a/a 57 years, D.No. 64-14-7/3, Durgaiah thota, Prathap Nagar, Kakinada (Urban), E.G.Dist.,

Opp-6. Talluri Suni Christiana, W/o Gonupati Puma Babu, Hindu, Female, a/a 36 years, D.No. 3-8, Sivarao peta, Marteru, Penumantra Mandalam, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1, OP3 & OP6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.పి.నెం.24/2023

I.P.11/2024

1.గన్నాబత్తుల నాగేంద్ర, వెంకట సత్యనారాయణ, రామాలయం వీధి, చామకూరివారిపాలెం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
2.గన్నాబత్తుల దేవి, నాగేంద్ర, రామాలయం వీధి, చామకూరివారిపాలెం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా. ...పిటీషనర్స్
మరియు
గుత్తుల శ్రీనివాసరావు @ రాయుడు మరియు 22 Others ...రెస్పాండెంట్స్

పై నెంబరు ఇన్సాల్వెన్సీ పిటీషన్‌లో పిటీషనర్స్ 1 నుండి 22 రెస్పాండెంట్స్‌కు చెల్లించ వలసిన బాకీ చెల్లించలేని పరిస్థితిలో పిటీషనర్‌లు తమను దివాళా కోరు దారులుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై నెంబరున ఇన్సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేసుకొని యున్నారు. 1 నుండి 22 రెస్పాండెంట్లుకు గాని మరి ఏఇతరులకు గాని సదరు పై నెంబరు పిటీషన్‌లో ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.27-06-2025 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు శ్రీకోర్టు వారి యెదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై పై పిటీషన్ నందు ఏమైనా అభ్యంతములు ఉన్నయెడల తెలియజేసుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని దరిమిలా వచ్చే ఆక్షేపణలు ఏమి పిటీషనర్లను బైండ్ చేయవని యింద మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కామన బాల సత్యనారాయణ
నరసాపురం పిటీషనర్స్ తరపు అడ్వకేట్
తేది.17-06-2025 నరసాపురం.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT BHIMAVARAM, W.G.DIST

A.A.C.F.No.1/2025

Between:
Margadarsi Chit Fund (P) Limited, Eluru BR ...Petitioner/Disputant
And
Buddala Venkata Rama Rao and Others ...Respondents/Opponents

OP3: Buddala Vijay Babu, S/o.Buddala Venkata Rama Rao, Hindu, Male, a/a 41 Yrs, Occupation : Business, Liquor Syndicate Business & Property Holder, Tadepalligudem, W.G.Dist., R/o.D.No. 7-28-9/8, Road No.3, Mahalakshmi Nagar, Tadepalligudem, W.G.Dist.

OP4: Lankalapalli Madhusudhana Rao, S/o.Surya Rao, Hindu, Male, a/a 66 Yrs, Occupation: Business, Prop: M/s.Saanvi wines, Prathipadu, Pentapadu (m), W.G.Dist., R/o.D.No.2-14-3/2, Gunduvari Street, Tadepalligudem, W.G.Dist.

OP5: Yadlapalli Tilak kumar, S/o.Y.Satyanarayana, Hindu, Male, a/a 43 yrs, Occupation: Business, Prop: M/s.Nandini Wines, D.No.16-2, Athili, W.G.Dist., R/o.D.No.7-28-9/5, Road No.3, Mahalakshmi Nagar, Tadepalligudem, W.G.Dist.

OP6: Yadlapalli Pavan Kumar, S/o.Y.Satyanarayana, Hindu, Male, a/a 46 yrs, W/as. Sr.Executive, Godrej Agrovet Limited, Sitanagaram, Chintalapudi (M), W.G.Dist., R/o.Near Venkateswara Swamy Temple, Kakarlapalli Road, Sathupalli, Khammam Dist.

OP7: Dadi Chinna Babu, S/o.D.Parasu ramaiah, Hindu Male, a/a 39 Yrs, Occupation, Business, Prop.M/s. Harika Industries, #4-66, Arugolanu, T.P.gudem (M), W.G.Dist, R/o.LIG-93, APHB Colony, Tadepalligudem, W.G.Dist.

పై నెంబర్ దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను మీపై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అప్పోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.25-06-2025న తేదికి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం గం.10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచోసదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్‌మెన్/సీనియర్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా.